సోమవారం 29 జులై 2024

మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 117 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad





## ఆగస్టు 1న స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన

- ముచ్చర్లలో రూ.100 కోట్లతో 50 ఎకరాల్లో నిర్మిస్తాం
- కల్వకుర్తి - హైదరాబాద్ నాలుగు లేన్ల రహదారి నిర్మిస్తాం
- జులై 31లోపే రూ.1.50లక్షల లోపు రుణమాఫీ
- ఆగస్టు ఆఖరుకల్లా రూ.2 లక్షలలోపు పూర్తి చేస్తాం
- కల్వకుర్తి బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి

కల్వకుర్తి (ప్రజా మంటలు): జులై 31 లోపే రెండో విడత రుణమాఫీ పూర్తి చేస్తామని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో మూడు రోజుల్లో ముచ్చెర్లలో స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేస్తామని సీఎం వివరించారు. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లోనూ భారాసకు గుండుసున్నానే వస్తుందని సీఎం జోస్యం చెప్పారు."కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం. ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్, రహదారుల కోసం రూ. 180కోట్లు మంజూరు చేస్తాం. ఆమన్‌గల్‌కు డిగ్రీ కళాశాల మంజూరు చేస్తాం. కల్వకుర్తి నుంచి హైదరాబాద్‌కు నాలుగు లేన్ల రహదారి తెస్తాం. దీనిపై ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కూడా మాట్లాడాం. నేను చదువుకున్న తాండ్ర హైస్కూల్ అభివృద్ధికి రూ. 5కోట్లు మంజూరు చేస్తున్నా. కల్వకుర్తిలో నిరుద్యోగం పారదోలడానికి స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. మాడగుల మండల కేంద్రంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తాం" అని సీఎం ప్రకటించారు. కల్వకుర్తి ప్రజలతో వాదించి గెలవడం కష్టమని, ప్రజా సమస్యల పరిష్కారంలో కల్వకుర్తి ప్రజాప్రతినిధులకు ప్రత్యేకత ఉందని సీఎం రేవంత్ కొనియాడారు. కల్వకుర్తి ప్రజాప్రతినిధుల్లో జైపాల్‌రెడ్డి నేర్పించిన విలువలు కనిపిస్తుంటాయని పేర్కొన్నారు. తల్లిని చంపి బిడ్డను కాపాడారు అని ప్రధాని మోదీ ఆరోపణ చేశారని సీఎం గుర్తు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి ప్రత్యేక తెలంగాణ ప్రాధాన్యతను జైపాల్‌రెడ్డి వివరించారని రేవంత్ పేర్కొన్నారు. రుణమాఫీ చేసి చూపించాలని బీఆర్ఎస్ నేతలు సవాల్ విసిరారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఆగస్టులోపే రుణమాఫీ చేస్తామని, జులై 31లోపే రూ. 1.50 లక్షల్లోపు రైతు రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు ఆఖరుకల్లా రూ. 2 లక్షల్లోపు రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు కష్టాలు మిగతా 2లో..

## హైదరాబాద్ హెరిటేజ్‌ను కాపాడుతాం

- అపూర్వ,అద్భుత కట్టడాలకు తెలంగాణ నిలయం
- కుతుబ్‌షాహీ హెరిటేజ్ పార్క్‌లో అగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (ప్రజా మంటలు): నగరంలోని కుతుబ్‌షాహీ హెరిటేజ్ పార్క్‌లో అగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుతుబ్‌షాహీ టూంబ్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పరిశీలించారు. సీఎం అక్కడ మొక్క నాటి హరిత స్ఫూర్తిని చాటారు. 2013లో కుతుబ్‌షాహీ వారసత్వ సంపద పరిరక్షణ ప్రాజెక్టును అగాఖాన్ ఫౌండేషన్ చేపట్టింది. రాష్ట్ర సాంస్కృతిక శాఖతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్‌షాహీలు ఈ ప్రాంతాన్ని పాలించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ప్రత్యేకమైన సాంస్కృతిక ముద్రను వేశారని చెప్పారు. చార్మినార్, గోల్కొండ కోట, కుతుబ్‌షాహీ సమాధులు, పైగా సమాధులు, వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, మిగతా2లో..

## ఏటా ఆరున్నరలక్షల ఎకరాల ఆయకట్టు పెంచుతాం

- గత ప్రభుత్వాలు కమిషన్ల కోసం ప్రాజెక్టులు కట్టారు
- కేటీఆర్ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు
- ప్రాజెక్టులు ప్రాధాన్యతా క్రమంలో త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం



హైదరాబాద్, (ప్రజా మంటలు): రాష్ట్రంలోని ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. నీటిపారుదలశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. మిగతా 2లో..

## పొలిట్రిక్స్

ఆర్థిక 'తకిలీబు' లోనైనా
విడుదలైన నిధులు ,
రేవంతన్న సమర్థతకు
'ఋణమాఫీ' సంబరాలు !

పవరులోన ఉన్నపుడు
దాని 'కిక్కే' వేరప్పా ....,
రాజీనామా మాట మార్చిన
హరీషన్న విందప్పా ?!

-న్యాలకంటి నారాయణ
9346200066



**దివంగత నేత జైపాల్‌రెడ్డికి ఘన నివాళి**

కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్‌లో కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. కార్యక్రమానికి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, అధికారులు హాజరయ్యారు.


## వ్యవస్థల వైఫల్యం వల్లే విద్యార్థుల మృతి

- ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనపై రాహుల్ గాంధీ స్పందన



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, భద్రతలేని నిర్మాణం, ప్రభుత్వ సంస్థల బాధ్యతారాహిత్యానికి సామాన్య ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో భారీ వర్షాల కారణంగా సివిల్స్ శిక్షణా కేంద్రంలోకి వరద పోటెత్తి ముగ్గురు అభ్యర్థులు మృతిచెందిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాల పట్ల రాహుల్ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపర్చారు."ఢిల్లీలోని ఓ భవనం బేస్‌మెంట్‌లో నీరు చేరి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మృతి చెందడం చాలా దురదృష్టకరం. కొద్దిరోజుల క్రితం వర్షాలకు విద్యుదాఘాతంతో ఓ విద్యార్థి మృతి చెందాడు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఈ ఘటన వ్యవస్థల సంయుక్త వైఫల్యం. అసురక్షిత నిర్మాణం, పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక, సంస్థల బాధ్యతారాహిత్యం వల్ల సామాన్య పౌరులు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు. సురక్షితమైన, సౌకర్యవంతమైన జీవితం ప్రతీ పౌరుడి హక్కు. దాన్ని అందించడం ప్రభుత్వాల బాధ్యత" అని రాహుల్ 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. సెంట్రల్ ఢిల్లీలోని రాజిందర్ నగర్‌లో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద పోటెత్తి సివిల్స్‌కు మిగతా 2లో..

## ప్రజా నాడి




## అమ్మ పేరిట మొక్కను నాటండి

**మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ పిలుపు**



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు): దేశ వ్యాప్తంగా ఖద్దర్ విక్రయాలు 400 రెట్లు పెరిగి తొలిసారి రూ. 1.5 లక్షల కోట్లను దాటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రతీ ఒక్కరు ఖాదీని ధరించి చేనేతకు చేయూతనివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. పారిస్ ఒలింపిక్స్‌లో బరిలోకి దిగుతున్న భారత అథ్లెట్లకు దేశం మొత్తం మద్దతుగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఆయన నేడు 112వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ఎదుట భారత పతాకాన్ని రెపరెలాడించే అరుదైన అవకాశం వారికి ఉందని.. మనం వారిని కచ్చితంగా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పలు అంశాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. యూకేలో జరిగిన అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ 2024లో పాల్గొని పతకాలు సాధించిన జట్టును ప్రధాని అభినందించారు. ఇటీవల గణిత ఒలింపిక్స్ కూడా జరిగాయని.. దాదాపు 100 దేశాలు పాల్గొన్న ఈ పోటీల్లో మనవాళ్లు అద్భుత విజయం సాధించారనన్నారు. ఈ పోటీల్లో నాలుగు బంగారు పతకాలు దక్కించుకొన్న విషయం తెలిసిందే. అస్సాంలోని చారాడ్‌దేవ్ మోదమ్‌కు యూనెస్కో వారసత్వ క్షేత్రంగా గుర్తింపు రావడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. దేశంలో ఈ గౌరవం దక్కించుకున్న 43వ ప్రదేశమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ ప్రదేశాన్ని సందర్శించాలన్నారు. ఏ దేశమైన తమ వారసత్వ సంపదను ముందుకు తీసుకెళితేనే అభివృద్ధి సాధిస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ దిశగా చేసిన ప్రయత్నమే ప్రాజెక్టు పరి అని పేర్కొన్నారు. భారత్ మండపంలో కళాకృతుల్లో దేశ సంస్కృతి ఉట్టిపడుతోందన్నారు. హరియాణాలోని రోహ్‌తక్‌లో 250 మంది మహిళలు బ్లాక్ పెయింటింగ్, డయింగ్‌లో శిక్షణ పొంది జీవితాలను మార్చేసుకున్నారని ప్రధాని కొనియాడారు.



## మను భాకర్ కాంస్యం

ఒలింపిక్స్‌లో భారత్ తరఫున షూటింగ్ విభాగంలో 12 ఏళ్ల ఎదురుచూపులకు తెరదించుతూ.. మను భాకర్ కాంస్యాన్ని కైవసం చేసుకుంది. దీనిపై హర్షం వ్యక్తం చేసిన మను.. ఇదంతా మాటల్లో వర్ణించలేకపోతున్నానని.. ఓ కలలా ఉందని పేర్కొంది. పతకం సాధించిన సందర్భంగా తన ఆనందాన్ని పంచుకుంటూ.. షూటింగ్‌లో భారత్‌కు చాలా కాలం తర్వాత పతకం వచ్చిందని.. దీన్ని సాధించడం గొప్పగా భావిస్తున్నట్లు తెలిపింది.











తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రతిరూపమైన పోచమ్మ బోనాలు పండుగ. పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. జగిత్యాల లో గొప్పగా జరిగిన చిత్రమాల..

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి అమ్మ ఆదర్శ పాఠశాలల పరిశీలన

## జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల జూలై 28 (ప్రజామంటలు):



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అధికారులకు సూచించారు. జగిత్యాల ప్రాంతములోని కొత్తవాడ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పథకం కింద జరుగుతున్న పనులను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ.... ఇటీవలి కాలంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఇప్పటికే గుర్తించామని, దానికనుగుణంగా నిధులు కేటాయించామని తెలిపారు. ఎంతవరకు పనులు పూర్తి చేశారని త్వరగా అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలల మరమ్మతు పనులు జరుగుతున్నాయని, స్థానికంగా ఉండే సిబ్బంది అంతా పనులు పూర్తి చేసేలా సహకరించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి వారి విద్యాభివృద్ధికి కృషి చేసేందుకే ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలను తీసుకొని విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల వసతులను కల్పిస్తుందని అన్నారు తొందరగా పూర్తి చేసి విద్యార్థులకు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ పనులను నాణ్యతతో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ శరన్ తేజ, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు కూతురు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎలక్షన్లలో బిజెపి జెండా రెపరెపలాడడమే ఏకైక లక్ష్యం

భీమదేవరపల్లి జూలై 28 (ప్రజామంటలు):



భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల కార్యవర్గ సమావేశం పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులు గా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు. జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది. మొదట గా బీజేపీ జెండా ఆవిష్కరణ చేసి భారతమత ఫోటో కు పూలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఈ కార్యక్రమం కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ. దశబ్ద పోరాటంతో సాధించుకున్న తెలంగాణ కసీఆర్ అహంకారపూరిత పాలనలో పూర్తిగా ద్వాంసం అయింది. బీఆర్ఎస్ నియంతృత్వ పాలన లో తీవ్ర అగ్రహాంగా ఉన్నా ప్రజలకు = 6 గ్యారెంటీల పేరుతో అమలుకాని హామీలు గుప్పించడంతో పాటు బిజెపి, బీఆర్ఎస్ ఒక్కటే అని పదే పదే ఆ విషయాన్ని ఎత్తి విషప్రచారం చేసిన కాంగ్రెస్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రాగలిగింది. కాంగ్రెస్ 100 రోజుల్లో 6 గ్యారెంటీ లు అమలు చేస్తా అని వాగ్దానం చేసి, ఓట్లు దండుకొని తెలంగాణ ప్రజలను మోసం చేసి రేవంత్ రెడ్డి కి ప్రజల సమస్యలను పరిష్కరించడం కన్నా సీఎం కుర్చీని కాపాడుకోవడమే ముఖ్యమైన పని గా మారింది. కాంగ్రెస్ మోసపూరిత హామీలు నమ్మి వంచనకు గురైన. మహిళలు. రైతులు. యూవత. ఉద్యోగులు. నిరుద్యోగులు. పెన్షనర్లు లతో సహా యావత్ భీమదేవరపల్లి మండల ప్రజల పక్షాన పోరాటాన్ని ఉదృతం చెయ్యాలని బీజేపీ భీమదేవరపల్లి మండల శాఖ పార్టీ కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది.

రుణమాఫీ వాయిదా:

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని చెప్పడం జరిగింది. భీమదేవరపల్లి మండలంలోని ఎక్కువగా లక్ష రూపాయల రుణమాఫీ వాళ్లు ఎక్కువగా ఉంటారు. రెండు లక్షల రుణమాఫీ వాళ్లు చాలా తక్కువగా ఉంటారని. భీమదేవరపల్లి మండలంలోని ప్రతి రైతుకు 40000 మాత్రమే బ్యాంకు ఋణం ఇస్తున్నారు. దాన్ని 100000 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.... రైతు భరోసా పంచాయతీరాజ్ వ్యవస్థ కుప్పకూలింది. సర్పంచ్ ల పదవికాలం ఫిబ్రవరిలో ఎంపీటీసీ జెడ్పిటిసి పదవి కాలం జులై లో పూర్తి అయింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, ఊసకోయిల కిషన్, ప్రధానకార్యదర్శి శ్రీరామోజు శ్రీనివాస్, గుండెల్లి సదానందం, అశోక్ రావు, పిల్లి రవీందర్, వేణు, కవిత, మ్యాకల రాజు, పృథ్వీరాజ్, బైరి సదానందం, వేముల ప్రసాద్, రాణా ప్రతాప్, మోలుగు సంపత్, మహేష్, వికాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1న స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన

వచ్చాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, పేదలకు ఎవరికీ కష్టాలు రాలేదని, కేసీఆర్ కుటుంబానికి కష్టాలు వచ్చాయని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. అధికారం పోయిందనే బాధ కేసీఆర్‌లో స్పష్టంగా కనిపిస్తోందని, ప్రజలు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించారని పేర్కొన్నారు. కల్వకుర్తిని అభివృద్ధి చేస్తానని ఎన్నికల సభలో చెప్పానని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని, కల్వకుర్తిలో ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్, రోడ్ల కోసం రూ.180 కోట్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కల్వకుర్తిలో నిరుద్యోగితను పారదోలడానికి స్కిల్ సెంటర్, ఆమన్‌గల్‌లో డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మాడుగల మండల కేంద్రంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.కల్వకుర్తి నియోజకవర్గంలో బీటీ రోడ్లు వేస్తామని, కల్వకుర్తి నుంచి హైదరాబాద్‌కు 4 లైన్ల రహదారి వేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. తాను చదివిన తాండ్ర ఉన్నత పాఠశాలను అభివృద్ధి చేస్తామని, రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. ముచ్చర్లలో 50 ఎకరాల్లో రూ.100 కోట్లతో ఆగస్టు 1న యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.జైపాల్‌రెడ్డికి పదవులతో గౌరవం రాలేదు, జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం వచ్చింది. రుణమాఫీ చేసి చూపించాలని బీఆర్ఎస్ నేతలు సవాల్ విసిరారు. ఆగస్టులోపే రుణమాఫీ చేస్తాం. జులై 31లోపే రూ.1.50 లక్షల్లోపు రైతు రుణాలు మాఫీ చేస్తాం. ఆగస్టు ఆఖరుకల్లా రూ.2 లక్షల్లోపు రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తాం.

## ఏటా ఆరున్నరలక్షల ఎకరాల ఆయకట్టు పెంచుతాం

అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు."ఈ ఆర్థిక సంవత్సరం నీటిపారుదలశాఖలో రూ.10,820 కోట్ల మేర పనులకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. ఈ పనులపై రాష్ట్రంలోని ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించాం. ఇక ప్రతి ఏడాది ఆరు నుంచి ఆరున్నర లక్షల కొత్త ఆయకట్టు కోసం కృషి చేయాలని నిర్ణయించాం. ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిపై సమీక్షిస్తాం. గత ప్రభుత్వ హయాంలో కమీషన్లకు కక్కుర్తి పడి ప్రాజెక్టులు కట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మళ్లీ అనాలోచితంగా మాట్లాడారు. ఆయన అవగాహనా రహిత్యాన్ని, బాధ్యతలేని మాటలను ఖండిస్తున్నాం. కేటీఆర్.. జోసెఫ్ గోబెల్ రామారావు అని పేరు పెట్టుకుంటే మంచిది. ఆయన్ను కూడా మించిపోయారు. గతంలో భారాస తీసుకున్న చర్యలతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కేటీఆర్ మాటలను ప్రజలు నమ్మరు" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

# వ్యవస్థల వైఫల్యం వల్లే విద్యార్థుల మృతి

సన్నద్ధమవుతున్న ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన విషయం తెలిసిందే. దిల్లీ పోలీసులు ఆదివారం కోచింగ్ సెంటర్ యజమాని, సమన్వయకర్తను అదుపులోకి తీసుకున్నారు.

విద్యార్థుల ఆందోళన

సెంట్రల్ దిల్లీలోని రావ్ ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే తమ స్నేహితులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. చిన్నపాటి వర్షాలకే వరదలు ముంచెత్తుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉందని 12 రోజుల క్రితమే కౌన్సిలర్‌కు తెలియజేశామని పేర్కొన్నారు. వారు వెంటనే చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ ఘటన జరిగిందన్నారు. దీనికి కౌన్సిలర్, ఇతర ప్రభుత్వ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు స్టడీ సర్కిల్ యజమాని, కోఆర్డినేటర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థులను తానియా సోని (25), శ్రేయా యాదవ్ (25), నెవిన్ డాల్విన్ (28)గా గుర్తించారు.ఘటనా స్థలానికి చేరుకున్న ఆప్ ఎంపీ స్వాతీ మాలీవాల్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రమాదం జరిగి 12 గంటలు అవుతున్నా ఇప్పటి వరకు ప్రభుత్వ అధికారులు, మంత్రులు ఇక్కడికి రాలేదని దుయ్యబట్టారు. ఈ మరణాలు ప్రమాదం వల్ల జరిగినవి కాదని.. అధికారుల నిర్లక్ష్యం వల్ల జరిగినవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భవనం బేస్‌మెంట్‌లో ముగ్గురు విద్యార్థులే చిక్కుకున్నారా?ఇంకా ఉన్నారా అనే విషయం తెలియరాలేదన్నారు.కాగా ఘటనా స్థలానికి చేరుకున్న స్వాతీ మాలీవాల్‌ను విద్యార్థులు అడ్డుకున్నారు. దీనిని రాజకీయం చేయొద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వాతీ మాలీవాల్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.ఈ ఘటనపై దిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్ మాట్లాడుతూ.. "ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్, నేనూ ఇక్కడికి వచ్చాం. డ్రైనేజీ ఒక్క సారిగా పైకి ఉబికి వచ్చిందని స్థానికులు చెప్పారు. ఘటనపై విచారణ జరుగుతోంది. రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకుంటాం. చట్టాలకు విరుద్ధంగా బేస్‌మెంట్లలో కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశాం" అని తెలిపారు.ఘటనపై భాజపా అధికార ప్రతినిధి మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ దిల్లీ ప్రభుత్వంపై మండిపడ్డారు. డ్రెయిన్‌లను శుభ్రం చేయాలని స్థానికులు పదేపదే చెబుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి బాధ్యత వహిస్తూ జల్ బోర్డు మంత్రి ఆతిశీ, దుర్గేష్ పాఠక్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ హెరిటేజ్‌ను కాపాడుతాం

అలంపూర్ దేవాలయాలు వంటి వాస్తు అద్భుతాలకు తెలంగాణ నిలయంగా ఉందన్నారు. శతాబ్దాలుగా హైదరాబాద్ 'గంగా-జమునా తెహజీబ్'గా పిలువబడుతూ బహుళ జాతులు, సంస్కృతుల సామరస్యాన్ని చూసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడటంతో పాటు ప్రపంచ పటంలో సగర్వంగా ఉంచుతుందని చెప్పారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం తెలంగాణకు గర్వకారణమని రేవంత్‌రెడ్డి చెప్పారు.



# జనగామ గడ్డపై సాయుధపోరాటం నడిపించిన ఉద్యమ సూర్యుడు ఏసిరెడ్డి,ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

జనగామ జూలై 28 (ప్రజామంటలు):

భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పీడిత ప్రజల పక్షాన జరిపిన పోరాటమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని చరిత్రలో సువర్ణాక్షరములతో వ్రాయబడిందని, జనగామ గడ్డపై సాయుధపోరాటంకు ముందుండి నడిపించిన ప్రజానేత, ఉద్యమ సూర్యుడు, త్యాగశీలి ఏ.సి. రెడ్డి నర్సింహ్మారెడ్డి అని నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఎసిరెడ్డి నర్సింహారెడ్డి 33వ వర్ధంతి సభలో భాగంగా చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు సమర్పించినంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షత వ్యవహరించగా ఈ ముఖ్య అతిథిగా హాజరైన అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ రైతాంగ సాయుధ పోరాట సమయంలో రజాకార్లు జరిపిన దాడిలో ఏ.సి.రెడ్డి కుడి కాలు తొడలో బుల్లెట్ దిగినప్పటికీ నైజాం సైన్యాలకు ఎదురొడ్డి పోరాటం చేసిన ఉద్యమ సూర్యుడని అన్నారు. సాయుధ పోరాటం సందర్భంగా తెలంగాణ ప్రాంతంలో 10 లక్షల భూములు పంచబడ్డాయని, 4వేల మంది అమరులైనారని తెలిపారు. సాయుధ పోరాటం ఫలితంగా ప్రభుత్వం భూసంస్కరణల చట్టం తేవడం జరిగిందని, అంతేకాదు దున్నేవానికి భూమి అనే నినాదం ఆచరణలోకి వచ్చిందన్నారు. ఏ.సి.రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా పనిచేసిన సందర్భంగా స్వంత ఆస్తులుగాని, భూములు సంపాదించుకోలేదన్నారు. అలాగే పెళ్లి చేసుకుంటే పార్టీకి, ఉద్యమాలకు ఆటంకమని భావించి పెళ్లి చేసుకోకుండా బ్రతికిన నిస్వార్ధ, నిరాడంబర వ్యక్తని తెలిపారు. ఏ.సి.రెడ్డి మరణించే నాటికి వారి ఒంటిపై డ్రెస్సుతోపాటు అధనంగా మరొక డ్రెస్సు మాత్రమే కల్గిన త్యాగశీలి అన్నారు. ఏ.సి.రెడ్డి మరణించి 32సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా మనమధ్యే ఉన్నట్లు ఉండని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంకై రానున్న రోజుల్లో . ఏ.సి.రెడ్డి



జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, జిల్లాలలో ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించడమే ఏ.సి.రెడ్డి కి ఘనమైన నివాళులు అర్పించినట్టవుతుందని అన్నారు. సభ ప్రారంభానికి ముందు స్థానిక బస్టాండ్ చౌరస్తా నుండి డప్పు కళాకారుల ప్రదర్శన బృందంతో, నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా సభాస్థలికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్ సుంచు విజేందర్ పోత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, పొదల నాగరాజు, బెల్లంకొండ వెంకటేష్, మునిగేల రమేష్, కొడెపాక యాకయ్య, సీనియర్ నాయకులు గురిజాల లక్ష్మీ నరసింహ రెడ్డి ఎండి దస్తగిరి , సిపిఎం మండల కార్యదర్శులు మాచర్ల సారయ్య ప్రజ్ఞపు నర్సింహులు నాయకులు తుటి దేవదానం వెంకటమల్లయ్య, కళ్యాణం లింగం , బొడ్డు కరుణాకర్ పర్వతం నర్సింలు మైలార వెంకటేశ్వర్లు కాసాని పుల్లయ్య సోమసత్యం మినులాపురం ఎల్లయ్య రామగల్ల అశోక్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సందీప్, ధర్మబిక్షం పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల ముఖ్య సమావేశం




జనగామ జూలై 28 (ప్రజామంటలు):
జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అదేశానుసారం యూత్ కాంగ్రెస్ లో జరుగుతున్న సంస్థాగత ఎన్నికల్లో భాగంగా జనగామ జిల్లా నుండి వివిధ పదవుల కోసం పోటి లో ఉన్న యూత్ కాంగ్రెస్ నాయకుల ముఖ్య సమావేశం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ రానున్న యూత్ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు ఏ విధంగా ఓటింగ్లో పాల్గొనాలో అదేవిధంగా అధిష్టానానికి అనుగుణంగా అందరం కలిసికట్టుగా ఒకే ప్యానల్ గా ఎన్నికల్లో పాల్గొనాలని, యూత్ కాంగ్రెస్ గురించి మరిన్ని వివరాలు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేష్ కృష్ణన్,జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు గంధమల్ల కమలాకర్, దాసరి శ్రీకాంత్, రాజేష్, అనిల్, ప్రకాష్, రవి,సన్నీ, దాసు, నారాయణ, వెంకట్ రాంరెడ్డి, పవన్ రాజ్, బానోత్ అజయ్, రమేష్, అనిల్, రాజేష్ నాయక్, హరీష్, శ్రీను, మల్లికార్జున్, వెంకట్ రెడ్డి, భరత్ , ప్రవర్ధన్, కమలాకర్, నాగరాజ్, రాజు గౌడ్, అఖిల్, కరుణాకర్, అరవింద్ గౌడ్, సుమన్ నాయక్, రమేష్, రాజు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



జనగామ జూలై 28 (ప్రజామంటలు):
కెవిపిఎస్ జిల్లా వ్యాప్తంగా హాస్టల్ అధ్యయన యాత్ర కొనసాగుతాయి. ఈ యాత్రలో భాగంగా జనగామ మండలం పెంబర్తి గ్రామంలో బీసీ హాస్టల్ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పరిస్థితులను చూస్తే చాలా ఇబ్బందికరంగా ఉన్నది ఇప్పటివరకు స్కూలు యూనిఫాంలో ఇవ్వలేదు నోట్ బుక్స్ ఇవ్వలేదు అలాగే తాగడానికి వాటర్ ప్యూరిఫైయర్ లేక ట్యాంక్ వాటర్ తాగుతున్నారు విద్యార్థులు పడుకోవడానికి మంచాలు బెడ్లు ఉన్నా కానీ వాటిని ఫిట్ చేయడం లోపం ఉన్నది విద్యార్థులు స్కూల్ ప్రారంభమైన కాల్చి క్లాస్ రూమ్ లో పడుకుంటున్న పరిస్థితి ఉన్నది విద్యార్థులు ఆడుకోవడానికి ఆట వస్తువులు ఏమి లేని పరిస్థితి ఉన్నది అలాగే టీచర్స్ అక్కడున్న స్టాఫ్ రావడానికి పోవడానికి కనీస రవాణా మార్గం లేక చాలా ఇబ్బందిగా డ్యూటీ కి వస్తున్న పరిస్థితి ఉన్నది. కాబట్టి అక్కడ ఉన్న హాస్టల్లో తక్షణమే మార్చి రవాణా సౌకర్యం అన్ని వసతులు కలిగిన ప్రాంతంలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందుర్తి లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు



చిగురుమామిడి జూలై 28 (ప్రజా మంటలు):
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో 1వ వార్డు లోని విశ్వబ్రాహ్మణ కులస్థులు ప్రతి సంవత్సరం ఆషాడమాశంలో నిర్వహించే గ్రామదేవత పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ప్రతి ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు డప్పు చప్పుళ్లు బైండ్ల కళాకారుల నృత్యాల మధ్య ఆలయానికి బయలుదేరి వచ్చారు. అనంతరం అమ్మ వారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు, తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ కులస్థులు పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్థిల్లేలా చూడాలని బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ఈ బోనాల కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఇందుర్తి గ్రామ అధ్యక్షుడు చెల్పూరి విష్ణుమాచారి, ప్రధాన కార్యదర్శి మంథెన సాంబమూర్తి, ఉపాధ్యక్షుడు శ్రీరాముల సత్తయ్య, కోశాధికారి చెల్పూరి శంకరాచారి, డా. రాజేందర్, మామిడాల సాంబమూర్తి, కుమార్, లింగమూర్తి, మధు, రాజమౌళి, రవీందర్, రాజశేఖర్, శ్రీరాముల లక్ష్మణ్, ఉత్తమచారి, చంద్రయ్య, సుందరయ్య, బాలయ్య, సదానందం, వెంకటస్వామి, అంజయ్య, రాజేశం, ధర్మయ్య, లక్ష్మీపతి, కనుకయ్య,రమేష్, సంపత్, బ్రహ్మం, విశ్వబ్రాహ్మణ కుల బంధువులు పాల్గొన్నారు.

## పూజారి శ్రీరామోజు శ్యామ్ సుందర్ తల్లి మరణం, పరామర్శ



ఎల్కతుర్తి జులై 28 (ప్రజామంటలు):
ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎల్కతుర్తి మండల యూత్ అధ్యక్షులు ప్రస్తుత గోపాల్ పూర్ శివాలయం పూజారి శ్రీరామోజు శ్యామ్ సుందర్ తల్లీ రంగమ్మ మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండాల తిరుపతి, సీనియర్ నాయకులు శ్రీపతి మధుకర్ గౌడ్, రవి ప్రసాద్ వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు.




## విశేష సేవలను గుర్తిస్తూ ప్రశంసా పత్రాలు

జగిత్యాల జులై 28 (ప్రజామంటలు):
ఎన్ పి డిసిఎల్ విద్యుత్ కంపెని పరిధిలో వినియోగదారులకు ఉత్తమ సేవ లందిస్తూ, కంపెనీ నిర్దేశించిన టార్గెట్ లను, కేటాయించిన సమయంలో మిగతా వారికంటే, ముందుగా చేసిన, విశేష సేవలను గుర్తిస్తూ ఎన్ పిడిసిఎల్ సంస్థ సిఎండి కర్ణాటి వరుణ్ రెడ్డి ప్రశంసా పత్రాలను, జిల్లా నోడల్ అధికారి తిరుమల రావు సిఈ, ఈ క్రింది అధికారులకు అందచేశారు. జగిత్యాల జిల్లాలోని ఉత్తమ అధికారులుగా, ఉత్తమ ర్యాంక్ " బెస్ట్ ఇంప్రూవర్" గా దురిశెట్టి మనోహర్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్, మెట్టుపల్లి, బెస్ట్ పెర్ఫార్మర్ లు గా బి. రఘుపతి, ఏ డి ఈ / కోరుట్ల రూరల్, అర్జున్, ఏ ఈ, రాయికల్, విశ్వతేజ, ఏఈ, మేడిపల్లి, జమీల్ పాషా, ఏ ఈ, కథలాపూర్ లకు ప్రశంసా పత్రాలు అందచేసి, పై అధికారులకు, మరియు సంబంధిత ఆఫీస్ పరిధిలోని సిబ్బంది అందరికి శుభాకాంక్షలు తెలిపి, ఇక ముందు కూడా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ విద్యుత్ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని తిరుమల రావు, నోడల్ ఆఫీసర్, చీఫ్ ఇంజనీర్, వరంగల్, జి. సత్యనారాయణ, ఎస్ఈ జగిత్యాల కోరారు.

## జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా మైలారపు లింబాద్రి



జగిత్యాల జూలై 28 (ప్రజామంటలు):
జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా మెట్టుపల్లి పట్టణానికి చెందిన మైలారపు లింబాద్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా కేవలం ఒకే ఒక్క నామినేషన్ వచ్చినట్లు మహాసభ కార్యదర్శి ఎన్నికల అధికారి ముక్త శ్రీనివాస్ తెలిపారు. దీంతో లింబాద్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియమకాన్ని కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సంఘ పటిష్టత కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఆర్యవైశ్య నాయకులు ఆయన ను అభినందించారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించిన మున్నూరు కాపులు



చిగురుమామిడి జూలై 28 (ప్రజామంటలు):
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో ఫస్ట్ వార్డ్, సెకండ్ వార్డ్ మున్నూరు కాపు కులస్తులు ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నారు కాపు కులస్తులు ప్రతి గడప నుండి బోనాలు తీసుకొని శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుల్ల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మున్నారు కాపు కులస్తులు మాట్లడుతూ పోచమ్మ. ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట లక్ష్మన్, గంగిపల్లి సురేష్, గుమ్మడి భాలయ్య, గుమ్మడి వెంకటస్వామి, బంధేల తిరుపతి, ఈర్ల ఈశ్వరయ్య, గంగిపల్లీ హంసయ్య, మధసు ముత్యాలు, తోట హన్మాండ్లు, ఈర్ల శ్రీను, ఈర్ల రంజిత్, మున్నారు కాపు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో కోడి గుడ్లు దొంగతనం చేసిన హెడ్మాస్టర్



కామారెడ్డి జూలై 28 (ప్రజామంటలు):
పిల్లలకు మధ్యాహ్న భోజనంలో ఇవ్వాల్సిన గుడ్లు హెడ్మాస్టర్ లంచ్ బ్యాగులో దర్శనమిచ్చాయి. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మం. పోసానిపేట ప్రాథమిక పాఠశాలలో ఈ ఘటన జరిగింది. స్కూల్లో 55 మంది పిల్లలకు 55 గుడ్లు పంపగా 49 మాత్రమే ఉండటంతో తల్లిదండ్రులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. హెడ్మాస్టర్ గుడ్లను ఇంటికి తీసుకెళ్తున్నారని డీఈవోకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేస్తామని డి.ఈ.ఓ. తెలిపారు.

**తెలంగాణ నూతన గవర్నర్ గా జిష్ణు దేవ్ వర్మ. 1990 ప్రారంభంలో శ్రీరామ జన్మభూమి ఉద్యమం సమయంలో జిష్ణు దేవ్ వర్మ బిజెపిలో చేరగా, త్రిపురకు చెందిన ఈయన గతంలో త్రిపురకు 2వ ఉప ముఖ్యమంత్రిగా కూడా పని చేశారు. వీరు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కూడా.**





## అంగన్వాడీలో 3వ తరగతి వరకు నడిపించడం సరైన నిర్ణయం కాదు

### పునరాలోచన చెయ్యాలి: ఎం.ఎల్.సి. నర్సిరెడ్డి

జనగామ జూలై 28 (ప్రజామంటలు):
ప్రాథమిక విద్య బలోపేతానికి పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించి, ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం టిఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.... ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలంటే ప్రస్తుతమున్న ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, ఉపాధ్యాయుల సంఖ్యను పెంచి తరగతి కి ఒక ఉపాధ్యాయుడు ఉంటూ ఒక ప్రధానోపాధ్యాయున్నీ నియమించాలని, అలాగే పట్టణ ప్రాంతాలలో అదనంగా పాఠశాలలను నూతనంగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ మధ్య జరిగిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని అన్నారు. పాఠశాల పర్యవేక్షణకు అవసరమయ్యే ఎ.ఇ.ఒ పోస్ట్ లను ,డైట్ అధ్యాపకులను నియమించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో విద్యారంగానికి గత ప్రభుత్వం కన్నా పెంపు చేసినప్పటికీ, ఇది సరిపోదని, ఇంకా పెంపు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, బడులు ఉంటేనే మనం ఉంటామనే విషయాన్ని గుర్తెరగాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జి. కృష్ణ, బచ్చన్నపేట్ ప్రధాన కార్యదర్శి జి. కనకయ్య, నర్మెట్ట అధ్యక్షులు ఆగయ్య, లింగాల ఘన్‌పూర్ అధ్యక్షులు భాస్కర్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

### రాష్ట్ర మాజీ అధ్యక్షులు నగునూరి శేఖర్





జమ్మికుంట జూలై 28 (ప్రజామంటలు):
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎమ్ పి ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఐజేయు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జమ్మికుంట, వీణవంక ఇల్లందకుంట మండల వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐజ యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు ప్రస్తుత సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు నగునూరి శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రానున్న రోజుల్లో వర్కింగ్ జర్నలిస్టులకు నివేషణ స్థలాలు, హెల్త్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పించేలా ప్రస్తుత నూతన ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావడానికి కలసికట్టుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఐజేయు సెంట్రల్ అధ్యక్షులైన శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం తరపున మీడియా కన్వీనర్ గా ఉండడం మన అందరి అదృష్టమని మన సమస్యలు తన ద్వారా విన్నవించుకొని జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాము. మూడు మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సిని శ్రీనివాస్, జక్కె బాలరాజు, పాపారావు, సీనియర్ జర్నలిస్టులు నరేందర్, నశిరోద్దీన్, అశోక్, రఘుపతి, రఘుబాబు, అన్వార్, అంకూస్, యాదగిరి, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత మిస్సింగ్, కేసు నమోదు సీఐ వరగంటి రవి



జమ్మికుంట జూలై 28 (ప్రజామంటలు):
రాచపల్లి సంజీవ్ కుమార్ తండ్రి పేరు ఓదేలు ఎస్సీ మాదిగ శాలవాడ జమ్మికుంట అనునతడు జమ్మికుంట మునిసిపాలిటీలో పని చేస్తాడు. 27-7-2024 రోజు ఉదయం 4 గంటలకు డ్యూటీ కి వెళ్ళినాను. తిరిగి ఉదయం 8 గంటలకు వచ్చి చూసేసరికి నా భార్య సంధ్య నా ఇంట్లో లేదు. నా భార్య గురించి వారి తల్లిదండ్రులకు మరియు కుటుంబ సభ్యులకు ఫోన్ చేయగా రాలేదని తెలిపినారు. మా బంధువుల ఇండ్లలో వెతికినా ఎక్కడా లేదు. కావున పోలీస్ స్టేషన్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్టు టౌన్ సీఐ వరగంటి రవి తెలిపారు.

# “విశ్వ మానవుడు సి.నా.రె”



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



డా. సి. నారాయణరెడ్డి అవిభక్త కరీంనగర్ జిల్లా, వేములవాడ మండలం, హనుమాజీపేట గ్రామంలో కర్షక కుటుంబంలో (గురుపూర్ణిమ)నాడు 29.7.1931 నాడు జన్మించారు. తల్లి బుచ్చమ్మ, తండ్రి మల్లారెడ్డి. నారాయణరెడ్డి ఇంటిపేరు సింగిరెడ్డి. దేవుని మొక్కు వల్ల కొడుకు పుట్టాడని, సత్య నారాయణరెడ్డి అని పేరు పెట్టుకున్నారు. అయితే సిరిసిల్ల మాధ్యమిక పాఠశాలలో కొడుకును చేర్పించే సమయాన ‘సి.నారాయణరెడ్డి’ %-% అని నమోదు చేయించడం చేత, అదే పేరు స్థిర పడింది. హనుమాజిపేటలో ఆనాడు ప్రభుత్వ పాఠశాల లేనందువల్ల, వ్యక్తిగతంగా ఒక ఉపాధ్యాయుడు నడిపిన వీధి బడిలో ఆయన చదువుకు శ్రీకారం చుట్టి, ప్రాథమిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. తరువాత సిరిసిల్లలో ఉర్దూ మాధ్యమంలో తెలుగును ఒక ఐచ్ఛిక విషయంగా గ్రహించి, మాధ్యమిక స్థాయి విద్యను అభ్యసించారు. 1948లో కరీంనగర్ లోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేశారు. సినారెలో సహజంగా సృజనాత్మకశక్తి, లయాత్మకత, చిన్ననాటి నుండే ఉన్నాయి. చిన్నప్పటి నుండి మట్టిలో పుట్టిన జానపదగీతాలను ఆలపించే వారు. హరికథలు, బుర్రకథలంటే చెవి కోసుకునేవారు. హరికథా కథనాన్ని ఆశువుగా, సంగీతాత్మకంగా అనుకరించేవారు. వేములవాడ వాస్తవ్యులు చౌటి నరసయ్య హరికథాగానం ఆయనకు ఛందస్సు పట్ల మక్కువ, అభిరుచి కలగడానికి ప్రేరకమైంది. ఆరేడు తరగతుల నుండే కవితలు వ్రాయడం మొదలు పెట్టారు. ఛందస్సంటే తెలియని దశ అది. ఏడవ తరగతిలో సీస పద్యమని తెలియని దశలో “ఒకనాడు ఒక నక్క ఒక అడవిలో పొట్ట కోసర మెటో పోవుచుండె’ అనే పంక్తితో ప్రారంభించి పద్యం వ్రాస్తే %-% అది సీసపద్యమని తెలిసి ఛందస్సుకు సంబంధించిన కొన్ని మెలకువలను తెలిపారు దూపాటి వేంకట రమణాచార్యులు. తొమ్మిదవ తరగతి చదువు తున్నప్పుడు వ్రాసిన...”మారుటెన్నడో విషంపు గుండెలీ జగాన మారుటెన్నడో”

అనేది సినారె తొలి గేయం. పదవ తరగతిలో ఉన్నప్పుడు %-%“వెన్నవంటి మనసున్నవానికి, అన్నమేమొ కరువాయె
ఉన్నవానికింతన్న వీడుదా
మన్న గుండె లేదాయె”

వంటి పాటలు రాశారు. కరీంనగర్ విద్యార్థి మహాసభలో %-%విజయంబు సాధించినావా %-% విద్యార్థి, నీ వీర భావాలు నింగి వ్యాపించగాబీ నీ వైరి చిత్తాల నేల కంపించగా” వంటి గేయాలు రచించి పాడారు. ఉన్నత పాఠశాల విద్యాభ్యాస కాలంలోనే, నైజాం రాష్ట్రానికి స్వాతంత్ర్యం రావాలని జరిపిన విద్యార్థుల సత్యాగ్రహంలో పాల్గొన్నారు. హైదరాబాదు ఛాదర్ఘాట్ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఇంటర్ మీడియటును (1948%-%49) ముగించారు. ఇంటర్ చదువుతున్న సమయంలో జువ్వాడి గౌతమరావు సంపాదకత్వంలో వెలువడే ‘జనశక్తి’ పత్రికలో ఆయన కవిత తొలిసారిగా ప్రచురితమైంది. ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం అనే పద్య నాటికలను వ్రాశారు. ‘భలే శిష్యులు’ వంటి సాంఘిక నాటికలను రచించారు, ప్రదర్శించి, నటులుగా తామూ పాత్రధారణ చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఉర్దూ మాధ్యమంలోనే ‘బి.ఏ.’ (1952) చదివారు. బి.ఏ. ద్వితీయ సంవత్సరంలో ఉన్నప్పుడు, ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల సాహితీ సంచిక %-% ‘శోభ’కు సంపాదకత్వం నిర్వహించారు. 1954లో ఎం.ఏ. పట్టా పొందారు. ఎం.ఏ. విద్యార్థిగా ‘సినీకవి’ అనే నాటికను వ్రాసి, ‘మకరంద మూర్తి’ అనే పాత్రను ధరించి, దర్శకత్వం వహించి, ఉత్తమ బహుమతిని అందుకున్నారు. ‘ఆచార్య కె. గోపాలకృష్ణారావు, ఆచార్య పల్లా దుర్గయ్య, ఆచార్య దివాకర్ల వేంకటావధాని తదితరులు ఆయన గురువులు. ఎం.ఏ. పూర్తి చేసి, 1954%-%55లో కొంతకాలం, సికింద్రాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పార్ట్ టైం లెక్చరరుగా పనిచేసి, అదే కాలేజీలో 1955లో ఆంధ్రోపన్యాసకులుగా ఉద్యోగం ఆరంభించారు. 1958%-%59లో నిజాం కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేస్తునే 1957 నుండి 1962వరకు, దేవులపల్లి కృష్ణశాస్త్రి సూచనను అనుసరించి, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో %-% ‘ఆధునికాంధ్ర కవిత్వము %-% సంప్రదాయములు, ప్రయోగములు’ అనే విషయంపై పరిశోధన సాగించి, 1962లో పిహెచ్.డి. పట్టాను పొందారు. 1963లో ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో ‘రీడర్’ అయ్యారు. 1976లో ఆచార్యులై,1981 వరకు బోధన సాగించారు. నారాయణరెడ్డి భార్య సుశీల కాగా, నలుగురు కూతుళ్ళకు %-% గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి అని పేర్లు పెట్టు కున్నారు. ఆయన 50వ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అధికార భాషా సంఘాధ్యక్ష పదవిని అందించింది. ఆ జన్మదినోత్సవ సన్మాన సభలో నారాయణరెడ్డి %-%”ఎవరికి ఈ సన్మానం, ఎందుకు ఈ సన్మానం, చెట్టంతటి పేరొందిన చిగురుకు ఈ సన్మానం” అని ప్రారంభించి...”పేరెమో సింగిరెడ్డి, నారాయణరెడ్డి కాని, కులం కీళ్ళు విరిచే నాకలానికీ సన్మానం” అంటూ ఒక గేయకవిత చదవగాబీ సభంతా హర్ష ధ్వానాలతో మారుమ్రోగింది. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా 4%-9-%1981 నుండి 7%-8-%1985వరకు, సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా, తర్వాత దేశంలో ప్రథమ సార్వత్రిక విశ్వ విద్యాలయమైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులుగా నియమితులై, 8.8.1985 నుండి 20.6.1989 వరకు, విధులను నిర్వహించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపాధ్యక్ష పదవిని 21.6.1989 నుండి 4.11.1992 వరకు నిర్వహించారు. విశ్వ విద్యాలయంలో ప్రథమ స్నాతకోత్సవం తెలుగులో నిర్వహింపబడిన సందర్భంలో, అప్పటి ఛాన్స లర్, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాల్గొనగా, ఉప రాష్ట్రపతి డా. శంకర్ దయాళ్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. 7.7.1991నాడు జరిగిన రెండవ స్నాతకోత్సవంలో, నాటి ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. 1990 మార్చి 10, 11, 12 తేదీలలో బెంగుళూరులో ‘మూడవ అఖిల భారత తెలుగు మహాసభలు’ నిర్వహింప బడ్డాయి. అంతేకాక, మారిషస్ లో 1990 డిసెంబర్ లో “మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు”నిర్వహించింది ఈ తెలుగు విశ్వ విద్యాలయమే. సినారె ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో భాషా సాంస్కృతిక సలహాదారుగా, సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా, ఆ తరువాత 1997 జులై నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షులుగా పని చేశారు. ఆ సమయంలోనే భారత రాష్ట్రపతి రాజ్యసభ సభ్యునిగా నామనిర్దేశం చేయగా, 27.8.1997 నుండి 26.8.2003 వరకు కొనసాగారు. దక్షిణ భారతం నుండి రాజ్యసభ సభ్యులుగా నియమింప బడిన ప్రథమకవి ఆయనే కావడం విశేషం. నవ్వని పువ్వు” (1953) మొదలుకొని, %-% ‘అలలెత్తే అడుగులు’ (2013), నింగికెగిరే చెట్లు (2014) వరకు 18 ప్రక్రియలలో సుమారు 90 గ్రంథాలు రచించారు. మాకందా’లను అందించడంలో, వచన కవిత్వంలో వైవిధ్యాన్ని ప్రదర్శించడంలో ‘ప్ర’పంచ పదులను నిర్మించడంలో %-% తెలుగు గజళ్ళకు మానవీయ దృక్పథాన్ని అనుసంధించడంలో, ప్రతీకాత్మకంగా వచన కవితలో ‘ఇతిహాస కావ్యాన్ని’%-%‘విశ్వంభర’ను నిర్మించడంలో,‘మట్టీ%-%మనిషీ%-%ఆకాశం’ వంటి వచనకవితా ‘కావ్యేతి హాసాన్ని’ సంవిధాన సంపన్నంగా సృజించడంలో, ‘పాటలో ఏముంది నా మాటలో ఏముంది’ వంటి స్వీయ చలన చిత్ర గీతికా వ్యాఖ్యా రచనలో, ఋతువర్ణనలను జీవితానికి సమన్వయిస్తూ ‘ఋతుచక్రం’ వంటి కావ్యరచనలో, గేయ కావ్యాలకు పద్య కావ్య ప్రౌఢిని, ప్రామాణికతనూ సంతరించడంలో, శతశతాధిక నూతన పదబంధ కల్పనంలో మహాకవి సినారె ప్రయోగశీలం ప్రస్ఫుట మవుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపన్యాసకులుగా ఉంటూనే, 1962లో ఎన్టీ రామారావు ఆహ్వానంపై చలనచిత్ర రంగంలో ప్రవేశించారు. తొలి సినీ గీతం %-% “నన్ను దోచుకొందువటే”. ‘గులేబకావలి కథ’ చిత్రంలోని పాటలన్నీ ఆయన వ్రాసినవే. ఆనాటి ‘గులేబకావలి కథ’ చిత్రం నుండి ఇటీవలి ‘అరుంధతి’, ‘మేస్త్రీ’ సినిమాల వరకు, మూడున్నర వేలకు పైగా సినిమా పాటలు రచించి, చలనచిత్ర జగత్తులో తమ ప్రత్యేక స్థానాన్ని భద్రపరచు కున్నారు. ‘ఏకవీర’, ‘అక్బర్ సలీమ్ అనార్కలీ’ అనే రెండు చిత్రాలకు సంభాషణలు కూడా రచించారు. తెలుగువారే కాక శంకర్ జైకిషన్, సి. రామచంద్ర, ఓ.పి. నయ్యర్, రవీంద్రజైన్, ఉషాఖన్నా, బప్పీలహరి %-% వంటి ప్రముఖ హిందీ సంగీత దర్శకులు 50 మందికి పైగా కలిసి పనిచేశారు. ఘంటసాల గళం నుండి సినారె గీతాలధికంగా జాలు వారాయి. మూగజీవులు, శభాష్ పాపన్న, మొగుడా పెళ్ళామా, తూర్పు పడమర చిత్రాలలో కావ్య సంబంధమైన పాత్రలలో ఆయన కనిపించారు.

## ఐననూ నా దేశం పాటే పాడెద


నా ఇంటినిండా చైనా వస్తువులు
నెత్తినిండా పుక్కిటిపురాణాలు
రోగాలపేర్లన్నీ విదేశీయులు పెట్టినవి
నేను నమ్మేదేమో నా కర్మఫలితం

మా పిల్లలు ఇంగ్లీష్ చదువుకోవాలి
అమ్మభాషా చిల్కపల్కులు నేను
మమ్మీ డాడీ బై,సీ యూ టెకేర్ లు
ముద్దుముద్దుగా చెప్పి విమానమెక్కాలి

ప్రపంచానికే దారి భారతమంటాను
పిల్లలుమాత్రం విదేశాల్లో
ఉండాలంటాను
కడుపుమండిన వాడు ఖానూన్
అడిగితే
వాడు ఖచ్చితంగా దేశ విద్రోహి అనాలి

ఫారిన్ లో ఐనా భారత్ లో ఐనా
దొంగలకు చద్ది మోసే వాడే
ఎన్నికవాలి
ఆ ప్రబుద్ధుడెవడో నేనే నిర్ణయించాలి
ఐననూ నా దేశం పాటే పాడెద

భోజన్నగారి అనసూయ
నిజామాబాద్.






## రాయబారి ఎంపిక

సదానందుడు తన ఆశ్రమంలో రంగనాధం, మహనంది అనే ఇరువురు శిష్యులను తన ముందు కూర్చో పెట్టుకుని “ నాయనలారా మన దేశానికి కొత్త రాయబారి పదవి అవసరం పడింది.మరికొద్ది సేపట్లో రాజభటులు వచ్చి రాజుగారి వద్దకు మీ ఇద్దరిని తీసుకువెళతారు. నేను చెప్పే ఈవిషయాలు శ్రద్ధగా వినండి.చతురంగ దళాలు అంటే.రథ,గజ, తురగ,పథాతి దళాలతో కూడిన దళాలు.ఇంకా, షడ్ గుణాలు అంటే. తనకన్నా శత్రువు బలం కలిగిన వాడైతే,అతనితో సఖ్యత పడటాన్ని ‘సంధి’అంటారు.

శత్రువుకన్న ఎక్కువ బలం కలిగి యుద్ధం ప్రకటన చేయడాన్ని’విగ్రహం’అంటారు.బలం ఆధిక్యంగా ఉన్నప్పుడు దండయాత్ర చేయడాన్ని’యానం’అంటారు.సమ బలం ఉన్నప్పుడు సమయ నిరీక్షణ చేయడాన్ని’ఆసనం’అంటారు.ఇతర రాజుల సహాయం లభించినప్పుడు ద్వివిధాన నీతి ప్రవర్తనను ‘ద్వైధీభావం’అంటారు.బలం కోల్పోయినపుడు శత్రు ధనాన్ని పీడించడాన్ని’సమాశ్రయం’ అంటారు. ఇంతలో రాజభటులు వచ్చి రంగనాధం,మహనంది లను తీసుకువెళ్ళి రాజసభలో ప్రవేశపెట్టారు.

వారిని చూసిన మంత్రి సుబుద్ధి “ నాయనలారా మిమ్మలను కొన్ని ప్రశ్నలు అడుగుతాను వాటికి సరైన సమాధానాలు చెప్పగలిగినవారికే ఈరాయబారి పదవి లభిస్తుంది. మొదటి ప్రశ్న అన్న భార్యను,తమ్ముడి భార్యను, స్నేహితుడి భార్యను మనం ఏదృష్టితో చూడాలి ? “అన్నాడు సుబుద్ధి. మొదటి యువకుడు “అయ్యా నాపేరు రంగనాధం మనపూర్వికులు ఎవరితో ఎలా ఉండాలి , ఎవరిని ఏమని పిలవాలి అని ఎప్పుడో చెప్పారు వాటి గురించి ఇప్పుడు మనం కొత్తగా చెప్పుకునడానికి ఏమిఉంటుంది “ అన్నాడు.

రెండో యువకుడు అయ్యా నాపేరు మహనంది. అన్నభార్య వదినను తల్లిలా, తమ్ముడి భార్యను బిడ్డలా, స్నే హితుని భార్యను చెల్లిలా చూడాలి “అన్నాడు.
“ నీవు స్నేహితుని ఇంటికి వెళ్ళి తలుపు తీయగానే అతని చెల్లెలు బట్టలు వేసుకుంటూ కనిపిస్తుంది అప్పుడు మీరేంచేస్తారు? “అన్నాడు సుబుద్ధి. “వెంటనే తలుపు దగ్గరకు లాగి తప్పుకుంటాను “అన్నాడు రంగనాధం .
“ ఆస్నేహితుని చెల్లెలను ఎత్తుకుని ,తీసుకువెళ్ళిన మిఠాయి పొట్లాం ఆపాపకు అందించి బట్టలు నేనే సరిచెస్తాను “ అన్నాడు మహనంది.

“ రాయబారి గా వెళ్ళినపుడు శత్రుదేశపు రాజుకు మన సందేశం ఎలా వినిపిస్తారు? “అన్నాడు సుబుద్ధి.

“ రాయబారి మాట్లాడే అవసరం ఉండకపోవచ్చు,రాజుగారు పంపిన లేఖ వారికి అందించి,ఆరాజుగారు ఇచ్చె లేఖ తీసుకు రావడమే రాయబారి పని “ అన్నాడు రంగనాధం. “మంత్రివర్యా ఇక్కడి లేఖ అక్కడ ఇచ్చి,అక్కడి లేఖ ఇక్కడకు తీసుకు రావడం మాత్రమే రాయబారి పని అయితే ఈఎంపిక దేనికి, రాయబారి పదవి ఎంతో లౌక్యంతో కూడుకున్నపని , యుద్ధం విషయమై వెళితే తెలివిగా మనబలాన్ని ,యుద్ధంవలన జరిగే ప్రాణనష్టం,ఎందరికో అంగవైకల్యం, అన్నింటిని మించి ఆర్థికంగా యుద్ధం వలన ఎంతో నష్టపోతాము.

దీనికొరకు ప్రజలపై కొత్త పన్నులు వేయాలి , అప్పుడు ప్రజలు తమ నిరసన తెలియజేస్తారు పాలకులపై తిరుగు బాటుకూడా చేసే ప్రమాదం ఉందని సొమ్యంగా ఈవిషయాలన్ని తెలియజేయవలసిన వాడే రాయబారి “ అన్నాడు మహనంది . అతని మాటలకు రాజు గారి తోపాటు సభలోని వారంతా కరతాళధ్వనులు చేసారు. మహనందిని రాయబారిగా నియమించాడు చంద్రసేన మహరాజు.

బెల్లంకొండ నాగేశ్వరరావు.చెన్నయ్ .
9884429899

## చైనాలో విరిగిపడ్డ కొండచరియలు..

### - 12 మంది సజీవ సమాధి

బీజింగ్ (ప్రజామంటలు): చైనా దేశాన్ని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. గత గురువారం నుంచి అక్కడ కుంభవృష్టి కురుస్తున్నది. ఆగ్నేయ ప్రాంతంలో కురుస్తున్న ఈ భారీ వర్షాలకు జనజీవనం విలవిల్లాడుతోంది. హునాన్ ప్రావిన్స్‌లోని హెంగ్‌యాంగ్ నగర పరిధిలోగల యూలిన్ గ్రామంలో ఓ ఇంటిపై కొండచరియలు విరిగిపడ్డాయి.దాంతో ఆ ఇంట్లోని 18 మంది కొండచరియల కింద చిక్కుకుపోయారు. దాంతో సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్స్ హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నాయి. కొండ చరియలు తొలగించి తీవ్ర గాయాలతో ఉన్న ఆరుగురిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మిగతా 12 మంది ప్రాణాలు కోల్పోయారు.గేమి తుపాను కారణంగా చైనాలో గురువారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం ఈ తుపాను బలహీన పడినప్పటికీ ఇంకా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. భారీ వర్షాల కారణంగా పర్వతాల పైనుంచి వస్తున్న నీటి కొండచరియలు విరిగిపడ్డాయని స్థానిక మీడియా తెలిపింది.కాగా భారీ వర్షాల వల్ల చైనాలోని చాలా ప్రాంతాల్లో మరణాలు నమోదయ్యాయి. భారీ వర్షాలు, ఈదురు గాలుల ధాటికి షాంఘై నగరంలో ఓ భారీ చెట్టు నేలకూలింది. ఈ ఘటనలో ఓ డెలివరీ బాయ్ అక్కడికక్కడే మృతిచెందాడు. పలుచోట్ల కాలువల్లో గల్లంతై, కరెంటు షాక్ కొట్టి పలువురు మరణించారు.

## మోటార్లకు మీటర్లు ఒప్పందం మేం చేయలేదు - హరీశ్

హైదరాబాద్ (ప్రజామంటలు): విద్యుత్ మీటర్ల విషయమై శాసనసభలో వాడీవేడి చర్చ జరిగింది. బడ్జెట్‌పై సాధారణ చర్చకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమాధానం అనంతరం బీఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు వివరణలు కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లేవనెత్తిన అంశంపై హరీశ్ స్పందిస్తూ ఉదయ్ పథకం ఒప్పందం తీసుకొచ్చి వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు కేసీఆర్ అంగీకరించారని సీఎం చెప్పారని ఆక్షేపించారు. మేము ప్రభుత్వంలో ఉండగా వ్యవసాయ మీటర్లకు పెట్టకూడదని రూ. 30వేల కోట్లు వదులుకున్నామని హరీశ్ స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడతామని తాము ఎప్పుడూ చెప్పలేదని తలకిందులుగా తపస్సు చేసినా మీటర్లు పెట్టబోమన్నారు. తిరిగి హరీశ్‌రావు మాట్లాడుతుండగా జోక్యం చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడానికి అని ఒప్పందం అని తాను చెప్పలేదన్నారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర మీటర్లు పెడతామని ఒప్పందాలు చేసుకున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ తప్పులు ఒప్పుకుంటే వచ్చే సారి రెండు సీట్లైనా వస్తాయని, లేదంటే వార్డు మెంబర్ కూడా గెలవరని వ్యాఖ్యానించారు. గతంలో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే రాష్ట్ర డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న సీఎం స్మార్ట్ మీటర్లు పెట్టక తప్పనిసరి పరిస్థితి వచ్చిందన్నారు. అనంతరం చర్చను ముగించిన శాసనసభాపతి ప్రసాద్ కుమార్ సభను సోమవారానికి వాయిదా వేశారు.

## నిండుకుండలా శ్రీశైలం

### - ఏ క్షణాన్నైనా గేట్లు తెరిచే అవకాశం - అధికారుల సన్నద్ధం

కర్నూలు (ప్రజామంటలు): శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం చేరుతోంది. జలాశయానికి ప్రస్తుతం జూరాల నుంచి దాదాపు 3లక్షల క్యూసెక్కులు, సుంకేశుల నుంచి 1.40లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.కుడిగట్టు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి 60,977 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 872.60 అడుగులకు చేరింది.అల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయి నీటిమట్టం ఉండటంతో ఎగువ ప్రాంతం నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. మరో వైపు తుంగభద్ర, సుంకేశుల జలాశయాలు కూడా నిండిపోవడంతో అటువైపు నుంచి కూడా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. మరో 13 అడుగుల మేర నీటిమట్టం పెరిగితే శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయికి చేరుకుంటుంది. దీంతో ఈనెల 30న శ్రీశైలం గేట్లు తెరిచేందుకు ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం.



## వ్యాసకర్తలకు వినతి

రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.

mantalukathalu@gmail.com

-ఎడిటర్





శాతవాహన హై స్కూల్ విద్యార్థులు ఘనంగా నిర్వహించిన ఆషాడ బోనాలు పండగ దశ్యాలు



## డాక్టర్ యాకుబ్ గారికి సినారే సాహితీ పురస్కారం

హైదరాబాద్ జులై 27 (ప్రజా మంటలు) :

తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలో డాక్టర్ సినారే గారి 93 వ జయంతి ఉత్సవాల సందర్భంగా రం నిర్వహించిన జ్ఞాన పీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ , మహాకవి డాక్టర్ సీ. నారాయణ రెడ్డి గారి సాహితీ పురస్కార ప్రదానోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గన్నారు. ప్రముఖ కవి, విమర్శకులు డాక్టర్ యాకుబ్ గారికి డాక్టర్ సినారే పురస్కార్ను డాక్టర్ జీ చిన్నారెడ్డి గారు బహూకరించి సన్మాంచారు. ఈ కార్యక్రమంలో సాహిత్య పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి గారు, కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య గారు, శాసన మండలి సభ్యులు , ప్రముఖ కవి గోరటి వెంకన్న గారు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ముదిగంటి సుజాతా రెడ్డి గారు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు చిలకలగూడ-సీతాఫల్మండి రోడ్డు మూసివేత

### -నేడు కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలు ప్రారంభం

### -రెండు రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు

సికింద్రాబాద్, జూలై 27 (ప్రజామంటలు) :

చిలకలగూడ కట్టమైసమ్మ దేవాలయంలో ఆది, సోమవారాల్లో ఆషాడ బోనాల ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వేలాది మంది తరలివచ్చే బోనాల జాతరకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బోనాల జాతర జరిగే ఆది, సోమవారాలు రెండు రోజుల పాటు చిలకలగూడ ప్రాంతంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు చిలకలగూడ పోలీసులు తెలిపారు. చిలకలగూడ ఎక్స్ రోడ్డు నుంచి సీతాఫల్మండి కి వెళ్ళే ప్రధాన రహదారి మూసివేయనున్నట్లు ఎస్. హెచ్. ఓ బీ. అనుదీప్ తెలిపారు. ఈ రహదారి వెంట రాకపోకలు సాగించే ప్రయాణీకులు ఇతర మార్గాల నుంచి వెళ్ళాలు కోరారు. ఉత్సవాల నేపద్యంలో ప్రజలు పోలీసులతో సహకరించాలు ఎస్. హెచ్. ఓ అనుదీప్ కోరారు.



## బోనాల పండుగ లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల జులై 28 (ప్రజామంటలు):

పట్టణంలోని చిలుకవాడ, మోతే చెరువు సమీపాన వెలసిన వరాల పోచమ్మ తల్లినీ దర్శించుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బోనాల పండుగ, చివరి ఆదివారం కావడంతో ప్రజలు అందరూ ఉత్సాహంతో పండుగను జరుపుకోవడం ఆనవాయతి, అని ముఖ్యంగా హైందవ సమాజం ఆడబిడ్డలు అందరూ అమ్మవారిని కొలిచి అమ్మవారి దీవెనలను పొందే విధంగా పూజించడం మన ఆచారమని, మోతే చెరువు సమీపాన వెలిచిన వరాల పోచమ్మ తల్లి ఈ ప్రాంతాన్ని జగిత్యాల పట్టణానికి అండగా నిలిచి ఎవరికి ఏ ఆపద రాకుండా వరాల పోచమ్మ తల్లి చూడాలని, పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి ప్రభుత్వ పరంగా మరియు వ్యక్తిగతంగా సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులి శేఖర్, ముకేష్ కన్నా, రాజేష్ కన్నా, నరేష్, సందీప్, సన్నీ, చారి, మరియు స్థానికులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన దావ వసంతసురేష్



జగిత్యాల జూలై 28 (ప్రజామంటలు):

జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ 6వ వార్డ్ గోవిందుపల్లి కు చెందిన పడాల రాజేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి భార్య పడాల నితిష మరియు ఇద్దరి పిల్లలకు జిల్లా మరియు సంఘం వారితో కలిసి ఆర్థిక సాయం అందజేసిన జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఇలాంటి సేవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు సంఘం ఆధ్వర్యంలో మరిన్ని చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ, కోలగాని మధుసూదన్, శీలం ప్రవీణ్, దావ సురేష్, చీటీ లక్ష్మీనారాయణ,తీగల సూర్యప్రసాద్,నీలి ప్రతాప్, ములాసపు రాజన్న, అత్తినేని శ్రీనివాస్, పడాల తిరుపతి, కూరగాయల వెంకటి, కొలగాని అంజన్న, గుగ్గిలపు వేంకటి, దండే భూమేష్, దండే రమేష్, దండే వెంకటీ, మున్నురుకాపు కులబాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు నిత్య విద్యార్థులు త్వరలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

### ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తాం - ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



జనగామ జూలై 28 (ప్రజామంటలు):

జర్నలిస్టులు నిత్య విద్యార్థుల్లా ఉంటూ కొత్త విషయాలను తెలుసుకోవాలని తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వెళుతున్న ఆయనకు జనగామలో టీయుడబ్ల్యూజే , ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి, కోశాధికారి ఓరుగంటి సంతోష్ ఆధ్వర్యంలో జనగామ జర్నలిస్టులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. జనగామ ఆర్టీసీ చౌరస్తాలో పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు శాలువాలు కప్పి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.... జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు త్వరలోనే శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయమై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పంపిణీ జరిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించడంతోపాటు పక్కా గృహాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేమిడి ఉపేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పార్నంది వెంకటస్వామి, ఇంగె మాధవరావు ,సీనియర్ జర్నలిస్టులు కన్నా పరశు రాములు, బొల్లు ఎల్లారెడ్డి, కొత్తపల్లి కిరణ్ కుమార్, వంగ శ్రీకాంత్ రెడ్డి, కాసాని ఉపేందర్, ఉల్లెంగుల మణికుమార్, లక్ష్మణ్ కుమార్, సందెన రమేష్, బండి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలంచి నరేందర్, రానా ప్రతాప్, శ్రీకాంత్ గౌడ్ పబ్బా వేణు, బిట్ల మధు, తౌటి గణేష్, సద్దనపు, ఉపేందర్, భాస్కర్, తిప్పారపు ఉపేందర్, జైపాల్ రెడ్డి, మణి, ఆశిష్ కుమార్, గుడికందుల కృష్ణ, ఎజాజ్, సాగర్, మంగ శంకర్, సుప్రీం, పవన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత మోక్షానికి ఏకైక మార్గం

### ఈ విశ్వంలో భగవద్గీత అంతటి మహాత్తరమైన గ్రంథము మరొకటి లేనే లేదు

భీమదేవరపల్లి జూలై 28 ప్రజా మంటలు





భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో త్రైత సిద్ధాంత0-ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువు గుణాతీతుడు అలాగే రూప వర్జితుడు గుణముల మలినం లేదు అలాగే రూపం లేదు కాబట్టి గురువు అన్నారు ఇంకా గుండ్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువని చెప్పవచ్చు ఆది మధ్యాత్మ రహితుడైన పరమాత్మ భూమిపై భగవంతుడు ( శ్రీకృష్ణుడు) గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటామని. పూర్వము గురువు గుండ్రాయి లాంటివాడు సామెతగా ఆనేడి వారని తెలిపారు. ఆది అంతము లేని గుండ్రాయి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారని దేవుడే మనిషిలా జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలని పేర్కొన్నారు. ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుటవలన గురుపౌర్ణమి గా నిర్ణయించి సాక్షాత్తు శ్రీకృష్ణుడని మాత్రమే జగద్గురువుగా భావించి గురుపూజ చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సభ్యులు సతీష్ చారి రమేష్ చారి, గోపికృష్ణ, వంశీకృష్ణ, తిరుపతి రామస్వామి, కుమారస్వామి, రాంబాబు, శివ సాయి, రాహుల్, నస అభిరామ్, పద్మ, చంద్రమ్మ, సరిత, హిమ, బిందు, ఆశ్రిత, శకుంతల, రాధిక, దివ్య దైవ జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.

## నిరాశ్రయులు, అనాథలకు 257వ అన్నదాన కార్యక్రమము



సికింద్రబాద్ జూలై 28 (ప్రజామంటలు):

వాహనంలో సంచరిస్తూ హైదరాబాద్ మహానగరంలో ఫుట్ పాతుల మీద జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి స్కై ఫౌండేషన్ వారు ఉచితంగా ఆహారాన్ని అందించారు. వర్షాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వివిధ రోగాల బారిన పడుతున్నారు. ఈ అభాగ్యుల జీవితాలపట్ల ప్రభుత్వం బాధ్యతను తీసుకోని మొబైల్ వైద్యశాలను ఏర్పాటు చేసి క్రమంతప్పకుండా వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ 257వ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సేవ సభ్యులు అఖిల్, హరీష్ కుమార్, శుభం, అమృత్, సాయిరాం మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## బాధిత విద్యార్థులను పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

హైదరాబాద్ జూలై 28 (ప్రజామంటలు):

మూడు రోజుల క్రితం పెద్దపూర్ గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురై హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఫకీర్ కొండాపూర్ గ్రామనికి చెందిన ఆడేపు గణేష్ మరియు మెట్ పల్లి పట్టణానికి చెందిన రాపర్తి హర్షవర్ధన్ అనే విద్యార్థులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. డాక్టర్స్ తో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించలని కోరారు. అసెంబ్లీ సమావేశాలు ఉండటం వలన నియోజకవర్గంలో లేనని, అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే పాఠశాలను సందర్శించి భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని తెలిపారు.



# దుర్గ భవాని ఆలయంలో లలితా సహస్ర నామ పారాయణం

గొల్లపల్లి జూలై 28 (ప్రజామంటలు):

ఆషాఢ మాసం ఉత్సవాలలో భాగంగా శ్రీరాముల పల్లె గుట్ట పై కొలువున్న దుర్గా భవాని ఆలయంలో కిష్టం పేట రమేశ్ రెడ్డీ ఆహ్వానం మేరకు జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి గణేష మందిరము సత్సంగ సభ్యుల చే, బొంత పెల్లి వినోద్ ఆద్వర్యంలో,100, మంది మాతలు, భక్తులు,పాల్గొని, శ్రీ లలితా సహస్రనామ పారాయణం,భజనలు, కీర్తనలు, ఆలపించారు. అనంతరం అల్పాహారం సేవించి, మాతలు, భక్తులు, కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు. ఈ నాటి కార్యక్రమం లో కోటగిరి శ్రవణ్ కుమార్, జిల్లా ప్రభా కర్, యాదగిరి మారు తీ రావు, సామాజిక కార్యకర్త తవుటు రామ చంద్రం , ఆలయ కమిటీ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు , ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.





EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com